**Publication: Surya** **Date: Friday, 23rd January, 2015**

**Edition: Hyderabad**

# దేశాభివృద్ధిలో 'ఇండియా ఫస్ట్'

విశాలాంధ్ర(విజయవాడ)గాంధీనగర్ : దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించే కార్యక్రమంలో భాగం తాము "హ్యాపీ ఇండియా" ప్రాజెక్టును చేపట్టామని, ఇందులో దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థుల వినూత్న ఆలోచనలు, అభిప్రాయాలను తెలుసుకోవడానికి వివిధ విద్యాసంస్థల నుంచి 25 టీములను ఎంపిక చేసామని ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మోహిత్ రోచియాని తెలిపారు. గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోహిత్ రోచియానితో పాటు విద్యార్థుల ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంపిక చేసిన 25 టీములలో విజయవాడ నగరానికి చెందిన 7 టీములు ఉన్నాయని ఆయన తెలియజేసారు. నగరంలోని నలంద విద్యానికేతన్, అట్కిన్‌సన్, సీనియర్ సెకండరీ స్కూల్, హెచ్.ఎమ్.కె. హైస్కూల్, కె.సి.పి. సిద్దార్థ, ఫ్లోరా ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌ల నుండి ఆ టీములను ఎంపిక చేసామన్నారు. ఈ విద్యార్థి బృందాలు ఆరోగ్య, పర్యావరణం, విద్యా, శిశుసంక్షేమం, అభివృద్ధి అంశాలపై తమ భావాలను, ఆలోచనలను తమ ఉంచారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బ్యాంక్ ఆఫ్ బరోడ, ఆంధ్రాబ్యాంక్, తమ వంతు సహకారాన్ని అందజేస్తున్నాయన్నారు. ఎంపికైన ప్రతి విద్యార్థి బృందానికి 50వేల గ్రాంటును అందజేయటం జరుగుతుందన్నారు. విద్యార్థులు తాము కలలుగన్న మార్పులను దేశంలో తీసుకురావటానికి ఇది వీలుకల్పిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి బృందాలు అనేక మంది ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, సామాజిక శాస్త్రవేత్తలు, రచయితలను కలుసుకొని వారి అభిప్రాయాలను సేకరిస్తాయన్నారు. జాతి నిర్మాణ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఫిబ్రవరిలో హ్యాపీ ఇండియా జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామని ఇందులో ఎంపికైన 25 బృందాలు తమ నివేదికలను సమర్పిస్తాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జె.ఉదయశంకర్ పాల్గొన్నారు.



విద్యార్థుల ముఖాముఖిలో పాల్గొన్న మోహిత్ రోచియాని

A Joint Venture of